ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 27 జనవరి, 2026 | పేజీలు : 08

## మంత్రి సీతక్క జాతీయ జెండా ఆవిష్కరణ




వివరాలు మెయిన్‌లో

# ప్రజాప్రభుత్వంతో పేదవాడికి ఆత్మగౌరవం

### మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడి

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** ప్రజా ప్రభుత్వంతో పేదవాడి ఆత్మగౌరవం సాధ్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ ఖాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 14 కోట రూపాయల అభివృద్ధి పనులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర పత్యానారాయణ రావు, ఎంపి కడియం కావ్య,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి వంకుస్థాపనలు చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వ పేదవాడి ప్రభుత్వమని పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.గత పది సంవత్సరాలు పేదవాణ్ని గత ప్రభుతం పట్టించుకోలేదని,ప్రస్తుత ప్రభుత్వం పేదల సంక్షేమానిక పెద్దపీట వేస్తూ నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసిందని అదనంగా మరో 500 పెంచడానికి కసరత్తు చేస్తుందని అన్నారు.జిల్లా కేంద్రంలో రిజిస్రార్టర్ కార్యాలయంతో పాటు ఎంఆర్‌ఓ కార్యాలయాల భవనాలతో పాటు,జిల్లా కేంద్రానికి కేంద్రీయ విద్యాలయం,రైల్వే లైన్, బొగ్గు ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేయడం, ఏళ్లుగా నివాసముంటున్న రైతులు పట్టాలు లేక ఇబ్బంది పడుతున్నారని అర్హులైన ప్రతి ఒక్కరికీ పట్టాలు ఇస్తామని అన్నారు.రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో భూపాలపల్లిలో కాంగ్రేస్ జెండా ఎగువేయడం ఖాయమని అన్నారు.అనంతరం గండ్ర సత్యానారాయణ రావు మాట్లాడుతూ భూపాలపల్లి సమగ్రాభివృద్ధి కావాలంటే కాంగ్రేస్ పరభుత్వం ద్వారానే జరుగుతుందని ఎన్నికల్లో కాంగ్రేస్ ప్రభుత్వానికి ఓట్ల వేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిరిషెట్టి సంకీర్త్,అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,విజయ లక్ష్మి,గ్రందాలయ చైర్మెన్ కోట రాజ బాబు,ఆర్టి సభ్యుడు సుంకరి రామచంద్రయ్య,డిసిసి అధ్యక్షుడు బట్టు కరుణాకర్,తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాల అమలులో

# మెదక్ జిల్లా ముందడుగు



ప్రశంసా పత్రాలు అందజేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే, ఎస్‌పిలు

**ప్రజాపక్షం/మెదక్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల అమలులో మెదక్ జిల్లా ఎప్పుడూ ముందడుగులో ఉంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. సోమవారం 77వ రిపబ్లిక్‌డే వేడుకలను జిల్లా కేంధ్రం లోని పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ హాజరై జాతీయజెండాను ఎగురవేశారు. కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలితంగా సిద్దించిన స్వాతంత్ర్య ఫలాలు అందరికి అందాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి 2611950లో మనకు అందించారని, ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలైన మహనీయులను గుర్తుచేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో మహాలక్ష్మి పథకం, మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, గృహజ్యోతి పథకం, రైతుభరోసా పథకం, రుణ మాఫీ వంటి పథకాల కింద చేకూరుతున్న లబ్దిని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన పలు సాంస్రృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. అనంతరం ఉత్తమ అధికారులకు ఎమ్మెల్యే రోహిత్‌రావుతో కలసి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ ఫలాలు

# అందరికీ అందాలి: సిపిఐ

**ప్రజాపక్షం/శాయంపేట:** బ్రిటీష్ పరిపాలన నుంచి విముక్తి పొందిన తరువాత భారత పౌరులందరిని ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి, స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి, రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని, ఆ రాజ్యాంగ అమలే ఈ గణతంత్ర దినోత్సవమని, గణతంత్రం సిద్ధించి 77 ఏండ్లు కావస్తున్న రాజ్యాంగ ఫలాలు అందరికీ అందడం లేదని సిపిఐ శాయంపేట మండల కార్యదర్శి బత్తిని సదానందం ఆరోపించారు.సోమవారం శాయంపేట మండలంలోని పెద్ద కోడెపాక శివారులోని సిపిఐ కాలనీ శాఖలో సిపిఐ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను సిపిఐ మండల కార్యదర్శి బత్తిని సదానందం ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ నాయకులు ఎండీ అంకుశావలి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో బత్తిని సదానందం పాల్గొని మాట్లాడుతూ దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం సిద్ధించినా, భారత రాజ్యాంగం 1950 జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చిందని తెలిపారు. రోజున నుండి భారత ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందని అన్నారు.ఆ వైపున కమ్యూనిస్టు కార్యకర్తలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి అనుకారి అశోక్, నాయకులు వొల్లాల రమేష్, ఎండి అంకుశావలీ, గుండ్రాతి రమేష్, రాజు, కొమురయ్య, కల్పనా, రామదేవి, వైదుగుల రమా, సుష్మిత, సునీత, సమ్మక్క, సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిజెపి సోషల్ మీడియా ఇంచార్జ్‌గా రతన్ నోముల



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అధ్యక్షతన రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో సోమవారం రతన్ నోముల అధికారికంగా బీజేపీ వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తోందని, ఆ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించే సామర్థ్యం రతన్ నోములకు ఉందని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం రతన్ నోముల మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి, బీజేపీ కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వంతో పాటు బీజేపీ రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తానని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో, బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు మార్గదర్శకత్వంలో పార్టీ బలోపేతానికి, వికసిత భారత్ సంకల్ప సాధనకు కట్టుబడి ఉంటామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో ఢీ కొని ఒకరు మృతి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తిని ఆటో ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బావండ్లపల్లి నర్సయ్య (70)కి భార్య, పిల్లలు లేరు. ఎస్వీ మందిరం పక్కనే ఉడ్ వర్క్ దుకాణం వద్ద వాచ్‌మెన్‌గా పనిచేసుకుంటూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం నడుచుకుంటూ వెళ్తుండగా ఆటో ఢీకొనగా తీవ్ర గాయాలు కావడంతో గమనించిన స్థానికులు ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హమీద్ తెలిపారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న సాహస ఎఎల్ఎం అశోక్

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** విద్యుత్‌శాఖ స్టేషన్‌ఘనపూర్ టౌన్ సెక్షన్ కొత్తపల్లి అసిస్టెంట్ లైన్మెన్ సామల అశోక్ కుమార్ వ్యవసాయ విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో చూపిన సాహసానికి ప్రభుత్వం ఉత్తమ ప్రతిభా పురస్కారం అందజేసింది. కొత్తపల్లి గ్రామంలో ఫీడర్ బ్రేక్ డౌన్ సమయంలో గడ్డం చెరువులో ఈదుకుంటూ వెళ్లి ఇన్సులేటర్ మార్చి విద్యుత్ సరఫరా అందించినందుకు గాను సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్‌రెడ్డితో పాటు, డీఈ గణేష్, ఎస్ఏవో సుదర్శన్ రావు, డీఈ సారయ్య, తదితరులు ఆయనను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

## పరకాలపై గులాబీ జెండా ఎగరవేస్తాం



**ప్రజాపక్షం/పరకాల:** కొద్దిరోజుల్లో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికలలో పరకాల మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరవేస్తామన్న విశ్వాసాన్ని మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి వ్యక్తం చేశారు. సోమవారం అయన పరకాల పట్టణంలోని సీనియర్ నాయకుడు నిప్పని సత్యనారాయణ ఇంట్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో తాను ప్రభుత్వం నుండి తీసుకువచ్చిన పనులను చేయడంలోనే ప్రస్తుత ఎమ్మెల్యే నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. రెండు సంవత్సరాలు కాలంలో ఏ ఒక్క ప్రొసీడింగ్ తెచ్చిండో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 22 స్థానాలలో అత్యధిక స్థానాలు గెలుపొంది పరకాల మున్సిపాలిటీని దక్కించుకుంటామని ఆయన సంపూర్ణ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని ఆయన తెలిపారు. అభివృద్ధిపై ఎలాంటి చర్చకు అయిన దాని సిద్ధమని ఆయన అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికలలో తెలంగాణలోని అన్ని మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని ధర్మారెడ్డి అన్నారు. రైతులకు సకాలంలో యూరియా బస్తాలు అందించలేని అసమర్ధ ప్రభుత్వం తెలంగాణలో రాజ్యమేలుతుందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. రైతులకు రైతు భరోసా ఇప్పటి వరకు రెండు మూడు సార్లు ఇవ్వకుండా ప్రభుత్వం మోసం చేసిందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సారంగపాణి జయపాల్ రెడ్డి కుమారస్వామి తిరుపతిరెడ్డి తోపాటు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోల్డెన్ ఓక్ స్కూల్ లో ఘనంగా గణతంత్ర వేడుకలు





**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ శివనగర్ లోని గోల్డెన్ ఓక్ స్కూల్ లో సోమవారం స్కూల్ చైర్మన్ గంటా రవి కుమార్ మార్గదర్శకత్వంలో ప్రజాస్వామ్యం, ఐక్యత, జాతీయ గర్వం ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రాంగణాన్ని దేశభక్తి ఉత్సాహంతో అలంకరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన గోల్డెన్ ఓక్ స్కూల్ చైర్మన్ గంటా రవి కుమార్ కుటుంబ సామరస్యం, సామజిక సామరస్యం, సామాజిక బాధ్యత, స్వీయ ప్రణాళిక, పర్యావరణ పరిరక్షణ అనే పంచ సూత్రాలను పాటించవలసిందిగా తన ప్రసంగంతో విద్యార్థులను ప్రేరేపించారు. భారతదేశ విలువలను నిలబెట్టడంలో విద్యార్థులు చేసిన కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో దేశభక్తి, బాధ్యతను పెంపొందించింది. భారతదేశం యొక్క వైవిధ్యాన్ని హైలైట్ చేస్తూ విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గోరంటల మనోహర్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొనిఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉత్తమ గ్రామపంచాయతీ కార్యదర్శిగా మిల్కూరి గణపతి



**ప్రజాపక్షం /ఎల్కతుర్తి:** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్ గ్రామపంచాయతీ సెక్రెటరీగా పని చేస్తున్న మిల్కూరి గణపతికి పోలీస్ పరేడ్ గ్రౌండ్ హనుమకొండలో కలెక్టర్ సత్య శారద చేతుల మీదిగా ఉత్తమ పంచాయతీ సెక్రెటరీగా అవార్డు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ గణపతి మాట్లాడుతూ ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్ పంచాయతీ సెక్రెటరీగా పనిచేస్తూ, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ పంచాయతీ కార్యదర్శి గా బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు రావడం చాలా సంతోషకరం అన్నారు. అదేవిధంగా పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పంచాయతీ సెక్రెటరీ కి అవార్డు రావడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు.అంతేకాకుండా భవిష్యత్తులో ఇంకా మరిన్ని ఉత్తమ అవార్డులు పొందుకుంటూ ఉద్యోగ రీత్యా మంచి పేరు సాధించగలరని తెలిపారు.

## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/పరకాల :** మాల కులస్తుల నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా పర్కాల్ మండలం నాగారం గ్రామ సర్పంచ్ ఏరుకొండ రమాదేవి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఆకారపు రజనీకర్, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు పిఏసీఎస్ మాజీ చైర్మన్ గుండెబోయిన నాగయ్య మాజీ వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి తదనంతరం మాల కులస్తుల నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు మాడ లక్ష్మీ నారాయణ, అధ్యక్షుడు మద్దెల బాబు ఆధ్వర్యంలో నాగారం గ్రామంలో గణేష్ నగర్ లో అధ్యక్షుడు మద్దెల బాబు జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా మద్దెల బాబు మాట్లాడుతూ..స్వపరిపాలన ప్రారంభమైన రోజు నేడు భారత రాజ్యాంగం ఎంతో పవిత్రమైనది అని,భారతీయ పౌరులకు హక్కులను, బాధ్యతలను అందించింది అన్నారు.రాజ్యాంగం భారత దేశానికి అత్యున్నత చట్టం అని, మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అన్నారు.డాక్టర్ బి.అర్ అంబేద్కర్ మన రాజ్యాంగ పితామహుడని,మనం ఎల్లప్పుడూ మన రాజ్యాంగాన్ని గౌరవించాలని,గణతంత్ర దినోత్సవం మనకు ఐక్యత సమానత్వం సందేశాన్ని ఇస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఏరుకొండ ఆనందం, కొత్త రవీందర్ రెడ్డి, పేర్ల కొమురయ్య, బిల్ల రాజిరెడ్డి, కొత్త చంద్రారెడ్డి, ఏరుకొండ అమర్నాథ్ పేర్ల రాజిరెడ్డి, పేర్ల సాంబయ్య, బండారి మద్దెల గురువయ్య, మేకల సమ్మయ్య, భావండ్ల పెళ్లి వెంకటయ్య, రాజయ్య, బండారి బిక్షపతి, ప్రవీణ్, రత్నాకర్,రమేష్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు మాల కులస్తుల అధ్యక్షుడు మద్దెల బాబు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇవి శ్రీనివాస్ రావుకు మెరిటోరియస్ అవార్డు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో సోమవారం నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు, సామాజిక వేత్త ఇ.వి. శ్రీనివాస్ రావు కు హనుమకొండ జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు స్నేహ శబరీష్, వరంగల్ సెంట్రల్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ధార కవిత చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా ఈ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఈ ప్రశంసా పత్రం ద్వారా తనపై బాధ్యత మరింత పెరిగిందని, అందరి సహకారంతో భవిష్యత్తులో కూడా సమాజ సేవలో మరింత చురుకుగా పాల్గొంటానని తెలిపారు.

## కిరణ్ కుమార్‌కు ఉత్తమ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ అవార్డు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హన్మకొండ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ కు 2025 సంవత్సరానికి ఉత్తమ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ అవార్డును అందుకున్నారు. ఈ వేడుకలో డైరెక్టర్ జనరల్ షాన్‌వాస్ కాసిం, ఐపీఎస్ పాల్గొని ఈ అవార్డును ప్రదానం చేసారు. కిరణ్ కుమార్ తన కఠినమైన, నిబ్బరమైన, సమర్ధవంతమైన పనితీరుతో గుర్తింపు ఈ పొందారు. గతంలో 2024 కు కూడా ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఆయన ఇప్పటివరకు 9 నాన్‌స్టాండర్డ్ క్వాలిటీ డ్రగ్స్‌ను గుర్తించి, వివిధ నకిలీ డ్రగ్స్ రాకెట్ లను పట్టుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అతనిని అభినందించారు.

## వర్కింగ్ జర్నలిస్టుల మండల కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/శాయంపేట :** శాయంపేట మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు నూతన కార్యవర్గాన్ని జిల్లా టీయూడబ్ల్యూజే సహాయ కార్యదర్శి,ప్రజాపక్షం సీనియర్ జర్నలిస్ట్ గన్ను సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా దుంపల మహేందర్ రెడ్డి ( వెలుగు),అధ్యక్షులుగా సామల సూర్య ప్రకాష్ ( నమస్తే తెలంగాణ), ఉపాధ్యక్షులుగా మాలోతు దేవ్ సింగ్ ( దిశ), ప్రధాన కార్యదర్శిగా రంగు శ్రీధర్ ( ఆంధ్రప్రభ), సహాయ కార్యదర్శిగా కొమ్ముల సతీష్ కుమార్( వార్త), కోశాధికారిగా మంత్రి రమేష్ బాబు (రాజు ) ( సూర్య), ప్రచార కార్యదర్శిగా తుడుం రవీందర్ ( తెలుగు ప్రభ), సలహాదారులుగా మంత్రి వెంకటేశ్వర్లు( సాక్షి), బాసని నాగభూషణం ( వరంగల్ వాయిస్ ), తుడుం క్రాంతి కుమార్ ( న్యూస్ 10), కొత్తపల్లి నవీన్ కుమార్ ( ఆంధ్రజ్యోతి), కార్యవర్గ సభ్యులుగా మునుకుంట్ల వేణు( ఈనాడు), బత్తుల కార్తీక్ ( ప్రజా దర్బార్ ), మామిడి ప్రమోద్ కుమార్ ( వేద ), బాసని మల్లికార్జున్ ( నేటి ధాత్రి ), బలిజె వేణు( పీపుల్స్ డైరీ)లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మండలంలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## ఉపాధి పనులను ప్రారంభించిన సర్పంచ్ వంశవతి రమేష్

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలోని లక్ష్మీ దేవి గ్రామంలో సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్, ఉప సర్పంచ్ కొండ తిరుపతిలు ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి కూలీలు పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధి పనులను ప్రతి కుటుంబం 100 రోజులు పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు కేతిరి రాధిక, నల్ల బెల్లి భాస్కర్, ఉపాధి కూలీలు జనగాం ఎల్లయ్య కందికొండ కిష్టయ్య, జాడి సమ్మక్క, పాలకుర్తి నాగమ్మ తదితరులు ఉన్నారు.

## తాహసీల్ధార్‌కు టియుడబ్ల్యూ (ఐజెయు) సన్మానం

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో తాహసిల్ధార్ నాగ భవానిని టియుడబ్ల్యూ(ఐజెయు) మండల శాఖ అధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు.కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా తాహసిల్ధార్ నాగ భవాని ఏఈఆర్ఓ ఉత్తమ అవార్డును అందుకోవడం జరిగింది.ఇందులో భాగంగా ఆమేకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.ఈకార్యక్రమంలో గూడూరు మండల వర్కింగ్ జర్నలిస్టలు పాల్గోన్నారు.

## మాటూరు విద్యాసాగర్‌కి గద్దర్ స్మారక కళ పురస్కార నంది అవార్డు

**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని బావుపేట, ఆరేపల్లి గ్రామానికి చెందిన బ్రహ్మశ్రీ మాటూరి విద్యాసాగర్ కి తెలుగు, వెలుగు, సాహితీ వేదిక మహానంది పురస్కారం. హనుమకొండ లోని హనుమకొండ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ప్రముఖ హాస్యనటుడు సదానందం, ఆర్ఎస్ నంద చేతుల మీదగా గద్దర్ స్మారక కళ పురస్కారం, నంది అవార్డు అందజేయడం జరిగింది. అనంతరం బ్రహ్మశ్రీ మాటూరి విద్యాసాగర్ ని ప్రముఖులు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ నాకు గద్దర్ మారకకళా పురస్కారం నంది అవార్డు అందించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని వారన్నారు. నా కృషికి చేసిన సేవలకు గుర్తించి ఈ అవార్డు అందించిన పెద్దలకి రుణపడి ఉంటానని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రముఖ ఆస్య నటుడు సదానందం, ఆర్ఎస్ నందం, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు,ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, మన్నెం నాగమల్లేశ్వరి, పోలోజు రాజకుమార్, అద్దంకి నాగరాజు, ఐపీఎస్ రావుల గిరిధర్, సురేష్, లాల్, రేపంటి శ్రావణి, భాస్కరాచార్యులు. శ్రీనివాసచారి, వేముల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్లు, ప్లేట్లు గ్లాసులు అందజేత

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలంలోని ఎడపల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్పంచ్ నీటారాణి సాంబయ్య ఆధ్వర్యంలో పాఠవాల విద్యార్థులకు ప్యాడ్లు, ప్లేట్లు, గ్లాసులు అందించారు. సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను గ్రామపంచాయితీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోతె నీలారాణి జాతీయ జెండాను ఆవిశ్కరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకుని బాద్యతగా ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గో గుల రాజముద్దుల కృష్ణ, ప్రధానోపాధ్యాయురాలు శ్రీమంజరి,అంగన్వాడి టీచర్లు,వార్డు సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## నడికూడలో అధికారులకు అవార్డుల పంట

**నడికూడ/ప్రజాపక్షం:** హనుమకొండ జిల్లా నడికూడ మండలంలో వివిధ శాఖల అధికారులకు ఉత్తమ అవార్డులు రావడం పట్ల మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ,అందులో భాగంగా భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ చేతుల మీదుగా మండల తహసిల్దార్ రాణికి ఉత్తమ తహసిల్దార్ అవార్డు అందుకున్నారు.నడికూడ మండల చర్లపల్లి గ్రామ కార్యదర్శి నాసం అరుణ్ కుమార్ కు ఉత్తమ కార్యదర్శి అవార్డు అందుకున్నారు.మండల వ్యవసాయ అధికారి జయసింగ్ కు ఉత్తమ వ్యవసాయ అధికారిగా అవార్డు అందుకున్నారు.టెక్నికల్ అసిస్టెంట్ టిఏగా విధులు నిర్వహిస్తున్న కుసుమకు ఉత్తమ టెక్నికల్ అసిస్టెంట్ అవార్డు అందుకున్నారు.పశు వైద్యాధికారి వినయ్ కి ఉత్తమ పశువైద్యాధికారిగా అవార్డు అందుకున్నారు.ఇరువురిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలకు సౌండ్‌సిస్టం అందించిన పూర్వ విద్యార్థులు



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు గత 1998—99వ సంవత్సరంలో పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు జనగామ రజిత, వెలగందుల నాగభూషణం, ఆన్కారి కళాధర్, గడ్డం శ్రీనివాస్,ఊదరి గట్టయ్య, దాగం సంతోష్ కుమార్, ఎండి ఉస్మాన్,తడకల జగదీశ్వర్,మెరుగు శ్రీనివాస్, పిడుగు కొమురయ్య 34,500 రూపాయలు విలువ గల సౌండ్ సిస్టం అందజేసారు ఈ సందర్భంగా సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ చేతుల మీదుగా ప్రారంభించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఆన్కారి కళాదర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి సహాయ సహాకారాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా ఎదగాలని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సమాజం భాగస్వామ్యం అయితే విద్యాభివృద్ధి సులభమౌతుందని అన్నారు.ఈ సందర్భంగా దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇలాంటి సహాయ సహాకారాలతో స్ఫూర్తి పొంది విద్యార్థులు సమాజాభివృద్ధికి భాగస్వాములవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత, మడక మధు, సుధారాణి, సరితా దేవి, ఎండి ఒలి పాష,శ్రీనివాస్, వసుధప్రియ, వీరేశం, శాహెదా బేగం, ప్రసూన, పూర్ణిమ, దీపిక, అంజనేయులు, అజ్మత్ పాష పాల్గొన్నారు.

## ఘనంగా "గణతంత్ర్య దినోత్సవ" వేడుకలు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో అధ్యక్షుడు వేముల నాగరాజు జాతీయజెండా ఆవిష్కరించిన అనంతరం కార్యక్రమానికి హాజరైన జర్నలిస్టులు జాతీయగీతాలాపన చేశారు. ముందుగా రాజ్యాంగనిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి వేముల నాగరాజు, బొల్లారం సదయ్య, బోల్ల అమర్ లు పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ క్లబ్ అభివృద్ధి విషయంలో ఎన్ని ఒత్తిడిలు వచ్చినా తగ్గేదేలేదని చెప్పారు. క్లబ్ నిధులను ఒక్కపైసా ఖర్చు చేయకుండా దాదాపు 50 లక్షల ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు చేశామని, చేస్తున్నామని చెప్పిన వేముల జర్నలిస్టుల చిరకాల కోరిక నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. మీడియా అకాడమీ ఛైర్మన్ కే శ్రీనివాస రెడ్డి, టీయూడబ్ల్యూజే ,ఐజేయూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు విరహత్ అలీ, రాంనారాయణ, రాష్ట్ర హౌసింగ్ అండ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ వల్లాల వెంకటరమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, హన్మకొండ జిల్లా అధ్యక్షవివిధ హోదాల్లో ఉన్న వివిధ యూనియన్ల నేతలందరితో కలసి ఈ చారిత్రక కార్యక్రమం చేపట్టనున్నమని ప్రకటించారు.ఇంతటి కార్యక్రమానికి పూనుకున్న సందర్భంగా ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని అదేసమయంలో తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

## భూపాలపల్లిలో



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జిల్లాలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఐడిఓసి కార్యాలయంలో జిల్లా అధనపు కలెక్టర్ అశోక్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**ఎస్పీకార్యాలయంలో :** 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్ జాతీయ జెండాను ఆవిష్కరించి జిల్లా ప్రజలకు,అధికారులకు,నాయకులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో:** 77 గణతంత్ర దినోత్సవ సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూర్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ ప్రజలకు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు.

**మున్సిపల్ కార్యాలయంలో :** 77 వ గణ తంత్ర దినోత్సవ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఇసంపెల్లి జోనా జాతీయ జెండాను ఆవిష్కరించారు.

**జిఎం కార్యాలయంలో :** 77 వ గణ తంత్ర దినోత్సవ సందర్భంగా ఎండి క్వార్టర్స్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిఎం ఎ రాజేశ్వర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

**తహశీల్ధార్ కార్యాలంలో :** 77 వ గణ తంత్ర దినోత్సవ సందర్భంగా భూపాలపల్లి తాహశీల్ధార్ శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

**జిల్లా కోర్టులో :** జిల్లా కోర్టులో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పాటు

**ప్రజాపక్షం/కాటారం:** క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని సర్పంచ్ పంతకాని సడవలి అన్నారు. సోమవారం మండలకేంద్రంలో తొట్ల రాజయ్య స్మారకార్థం నిర్వహించిన కబడ్డీ ప్రీమియర్ లీగ్ పోటీలను నిర్వహించారు.పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాటారం మార్కెట్ కమిటీ చైర్మెన్ పంతకాని తిరుమల సమ్మయ్య పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు.అనంతరం సర్పంచ్ సడవలి మాట్లాడుతూ మండలకేంద్రంలో క్రీడా మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని అన్నారు.క్రీడా ప్రాంగణంతో యువత క్రీడల్లో రాణించి ఉన్నతంగా ఎదగడానికి అవకాశాలు ఉంటాయని క్రీడలతో ఆరోగ్యం మానసిక ఉల్లాసం కలుగుతాయని సర్పంచ్‌గా తనవంతు సహాకారం అందిస్తానని అన్నారు.రెండు రోజుల పాటు నిర్వహించిన కబడ్డీ ప్రీమియర్ లీఈగ్‌పోటీల్లో ప్రథమ బహుమతిగా నిలిచిన కోడిపుంజు టీం,రెండవ బహుమతి కాటారం కింగ్స్ టీ,మూడవ బహుమతి ఆదర్శ టీం గెలుపొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇన్నారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కల్వకుంట్ల కవిత

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండలంలోని సాగరం గ్రామంలో ప్రజాదరణ ఆశ్రమ నిర్వాహకులు గాదె ఇన్నయ్య నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. అనారోగ్యంతో మృతిచెందిన ఇన్నయ్య తల్లి చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సంతాపం తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. ఇన్నయ్య తండ్రి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఇన్నయ్య చేసిన సేవలను ఆమె గుర్తు చేశారు. అన్యాయాలపై పోరాటం చేసిన నేతలను తెలంగాణ మర్చిపోదన్నారు. ప్రజాదరణ ఆశ్రమం, ఇన్నయ్య కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. అలాగే ఆశ్రమంలోని అనాథ పిల్లలను కలుసుకుని వారిని పలకరించారు.

## ఉత్తమ పోలీస్ అధికారిగా కొడకండ్ల ఎస్ఐ చింత రాజు

**ప్రజాపక్షం/కొడకండ్ల:** ఉత్తమ సేవలకు గాను కొడకండ్ల ఎస్ఐ చింత రాజు జిల్లా స్థాయి ఉత్తమ పోలీస్ అధికారిగా ఎపికయ్యారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ చేతలు మీదుగా ఆయన ఈ అవార్డు అందుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో ఆయన చూపిన ప్రతిభకు ఈ గుర్తింపు లభించింది. ప్రజలతో స్నేహపూర్వక పోలిసింగ్ అమలు చేసినందుకు అధికారులు ప్రశంసించారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని ఎస్ఐ చింత రాజు తెలిపారు.

## మృతురాలి కుంటుంబానికి ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకుడు పరామర్శ

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలంలోని అంబట్‌పల్లి గ్రామానికి చెందిన ఎంఎస్పీ జిల్లా నాయకుడు పత్తి మల్లేష్ తల్లి పత్తి సారక్క గత కొంతకాలంగా మూత్రపిండాల వ్యాధితో బాదపడుతూ ఇటీవల మృతి చెందగా సోమవారం ఎమ్మార్పిఎస్,ఎంఎస్పి రాష్ట్ర నాయకుడు ఎస్సిఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు అంబాల చంద్రమౌళి పరామర్శించారు.ఈ సందర్భంగా సారక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపెల్లి సురేష్,సీనియర్ నాయకుడు గాజు భిక్షపతి,మండల మహాజన సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు ఎర్ర భద్రయ్య,యువసేన జిల్లా అధ్యక్షుడు మంద తిరుపతి,తూడిచెర్ల దుర్గయ్య,కొలుగూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సాఫ్ట్‌బాల్ పోటీలలో ప్రతిభ చాటిన జెడ్‌పిహెచ్ఎస్ చిన్నమడూర్ విద్యార్థులు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో జెడ్పీహెచ్ఎస్ చిన్నమడూరు విద్యార్థులు ప్రతిభ చూపారు. గత నెలలో బీసీ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ పూర్ణచందర్ సహకారంతో ఫిజికల్ డైరక్టర్ భగత్ నేతృత్వంలో మూడు రోజుల ప్రత్యేక శిక్షణ అందించారు. రాష్ట్రస్థాయి పోటీలలో 9వ తరగతి విద్యార్థులు ఆరె వెంకట్, వారాల నవీన్ కుమార్ పాల్గొన్నారు. విద్యార్థులు సర్టిఫికెట్లు సాధిస్తూ పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో సర్పంచ్ జోగేశ్వర్ సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులు చదువు, క్రీడలు, సాంస్కృతిక రంగాలలో ముందంజలో ఉన్నారని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఏపీపీసీ చైర్మన్ శోభ, దశరథ, అర్జున్, చంద్రశేఖర్, హెచ్ఎం మాధవి, మాలతీ లత, సత్యనారాయణ, పాల్గొన్నారు.

## వైద్యాధికారి శ్రీనివాస్‌కు ఉత్తమ వైద్యుని పురస్కారం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా బచ్చన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ సూపరిండెంట్ డా. అలిగేటి శ్రీనివాస్ జిల్లాస్థాయి ఉత్తమ వైద్యని అవార్డును అందుకున్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చేతుల మీదుగా ఆయన ఈ ప్రశంసా పత్రం అందుకున్నారు. వైద్య, ఆరోగ్య శాఖ బచ్చన్నపేటకు ఈ అవార్డు రావడం పట్ల స్థానిక ప్రజలు, తోటి వైద్య సిబ్బంది డా. శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబద్ జిల్లా గూడూరు మండలం 41 గ్రామపంచాయతీలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం ఉదయం గూడూరు మండలం గూడూరు మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ జెండా ఎగిరిన వేశారు40 గ్రామపంచాయతీలలో ఆయా సర్పంచ్‌లు జెండాను ఎగరవేసి 77 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్బంగా సర్పంచ్ సునీత కోమ్మాలునాయక్ మాట్లాడుతూ 1947 సంవత్సరంలో భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని అయినా భారతీయ ప్రజలకు విముక్తి అభించలేదని అయితే 77 సంవత్సరాల క్రితం భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ భారతదేశ్యానికి రాజ్యాంగాన్ని ఇచ్చి తమకు తాముగా పాలించుకునే హకేఉ్కలు కలగజేసారని అమే అన్నారు.ఎంతో మంది నాయకుల పోరాటఫలం ఈనాడు మనం స్వతంత్ర భారతదేశంలో గణతంత్ర దినోత్సవ వేడుకలును జరుపుకుంటున్నామని చెప్పుకొచ్చారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి వార్డు సభ్యులు నాయలకులు తదితరులు పాల్గోన్నారు.

## ఎల్కతుర్తిలో

**ప్రజాపక్షం/ఎల్కతుర్తి:** ఎల్కతుర్తి మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం మన రాజ్యాంగ విలువలు ప్రజాస్వామ్య స్ఫూర్తిని గుర్తు చేసే మహత్తర దినమని పేర్కొన్నారు.స్వేచ్ఛ సమాన హక్కులు కల్పించ డానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషిని గుర్తు చేస్తూ,కుల, మతాలకు అతీతంగా నా దేశం నా బాధ్యత అన్నట్లుగా అందరూ ఘనంగా 26 జనవరి ని జరుపుకుంటున్నారని తెలియజేశారు.కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యదర్శి ఏర్రగొల్లా శ్రీనివాస్ యాదవ్, మండల సీనియర్ నాయకులు, మోర్చాల అధ్యక్షులు, మండల ఉపాధ్యక్షులు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాదేవపూర్ ప్రెస్‌క్లబ్‌లో

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రంలోని ప్రెస్‌క్లబ్ లో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను వ్యవస్థాపక అధ్యక్షుడు రామారావు,గౌరవ అధ్యక్షుడు శివ కుమార్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మీర్జా ముబీన్ జాతీయ జెండా ఆవిశ్కరించారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేసి దేశంకోసం చేసిన మహానీయుల త్యాగాలను కొనియాడారు.అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలను చైతన్యవంతం చేస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వీరగంటి రాజు,కోశాధికారి మాజిద్,సీనియర్ జర్నలిస్టులు శశాంక్,శ్రీనివాస్,కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్,పిఏసిఎస్ మాజీ చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి,మాజీసర్పంచ్ విలాస్ రావు,మాజీ ఎంపిటిసి ఆకుతోట సుదాకర్,సీనియర్ కాంగ్రేస్ నాయకుడు కట్కం అశోక్,నాయకులు ఐత తిరుపతి రెడ్డి, బెల్లంపెల్లి సురేష్, లక్ష్మ ణ్, తదితరులు పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/వేలేరు :** 77 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు వేలేరు మండలంలో ఘనంగా జరిగాయి సోమవారం వేలేరు మండలంలోని వివిధ గ్రామపంచాయితీలలో సర్పంచ్‌లు, ప్రభుత్వ కార్యాలయాలలో తహాశీల్దార్ కోమి, ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న,ఎసై సురేష్, డా,రణధీర్‌రెడ్డి,డా,నవీన్‌కుమార్,ఎర్రబెల్లిలోని ప్రభత్వ పాఠశాలలో ఎంఇఒ చంద్రమౌళి,గురుకుల పాఠశాలలో అజయ్‌కుమార్,కెజిబివిలో స్పెషల్ ఆఫీసర్ స్రవంతి, ఐకెపిలో ఎపిఎం అనితతోపాటుగా యువజన సంఘాలు, రాజకీయ నాయకులు,ప్రజాప్రథినిధులు తదితరులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

**సిఎం కప్ విజేతలకు బహుమతులు ప్రధానం..**
సిఎం కప్ క్రీడలలో గెలుపొందిన విజేతలకు గణతంత్ర దినోత్సవ వేడుకలలో బాగంగా వేలేరులో గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి ఆద్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తయ ఆద్వర్యంలో బహుమతులు ప్రధానం చేయగా, ప్రభుత్వ పాఠశాలలో గ్రామసర్పంచ్ కాలేరు శ్రవన్‌కుమార్ గాంధీ విగ్రహప్రధాత ఉపాధ్యాయుడు చక్రపాణి సారధ్యంలో నిర్మించిన విగ్రహాన్ని మండలవిద్యాశాఖ చంద్రమౌళి ప్రారంబించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అమిత, పిడి స్వప్న ఆద్వర్యంలో విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

## జనగామలో



**ప్రజాపక్షం /జనగామ:** సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, పార్టీ కార్యాలయాల్లో జెండావిష్కరణలు చేశారు. డిసిసి జిల్లా అద్యక్షురాలు లకావత్ ధన్వంతి కలెక్టరేట్ ఎదురుగా ఉన్న కార్యాలయం వద్ద జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ధన్వంతి మాట్లాడుతూ అనేక మంది త్యాగం వలన స్వాతంత్రం సిద్ధించిందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారని, దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చింది కూడా కాంగ్రెస్‌యే అన్నారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో నడుస్తున్న ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్, వంగాల మల్లారెడ్డి, బొట్ల నర్సింగరావు, రాంచందర్, బృంగి భాస్కర్, సన్ని వెంకన్న, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం జెండావిష్కరించిన పల్లా జనగామ మండలంలోని యశ్వంతాపూర్ సమీపంలో గత బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి జెండావిష్కరణ చేశారు. సోమవారం ఉదయం జెండావిష్కరణ చేసి మాట్లాడారు. స్వాతంత్ర్యం సిద్ధించి అనేక సంవత్సరాలు అవుతున్నా ప్రజలు గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని కోల్పోతున్నారనాన్నరు. పుస్తకాలలో రాసుకుంటు, చదువుకుంటున్నాం తప్ప ఆచరించడం లేదన్నారు. స్వాతంత్ర్యంతో స్వేచ్ఛ వచ్చిందని, రాజ్యాంగ హక్కులు లభించాయన్నారు. ప్రభుత్వాలు వస్తూ, పోతుంటాయి కానీ రాజ్యాంగం శాశ్వతమనన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో



**కేసముద్రం/ప్రజాపక్షం:** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ గ్రామ పంచాయతిలలో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ వివేక్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ క్రాంతి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ క్రాంతి కిరణ్, మార్కెట్ కార్యాలయ ఆవరణలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ టి.శ్రీనివాస రావు, రైతువేదికలో మండల వ్యవసాయాధికారి వెంకన్న, అర్పనపల్లి గ్రామపంచాయతిలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. గ్రామ పంచాయతీలల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు జాతీయపతాకాన్ని ఎగురేశారు.

## మహాదేవపూర్‌లో



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘణంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయితీలో సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామారావు,ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ రవీంద్రనాథ్,ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుడు ప్రవీన్ కుమార్,పోలీస్టేషన్‌లో సిఐ వెంకటేశ్వర్లు,ఎస్సై పవన్ కుమార్,ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం కార్యాలయంలో సీఈఓ రాజబాపు, ప్రభుత్వ,ప్రయివేటు పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాద్యాయులు,వివిధ పార్టీల మండల అధ్యక్షులు,మండలంలోని వివిధ గ్రామపంచాయితీలలో సర్పంచ్,కార్యదర్శులు,ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు జాతీయ జెండా ఆవిశ్కరించారు.ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు.ఆటలపోటీలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయినీ ఉపాద్యాయులు,నాయకులు అక్బర్ ఖాన్,చల్ల తిరుపతి రెడ్డి,సీనియర్ నాయకుడు కట్కం అశోక్,మాజీ ఎంపిటిసి ఆకుతోట సుదాకర్,వార్డు సభ్యులు గడ్డ స్వామి,చంద్రశేఖర్,రాజమౌళి,నాయకులు కార్యకర్తలు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరు మండలంలోని అన్నీ ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా 77 వ గణ తంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. గూడూరు తాహసిల్థార్ కార్యాలమంలో తాహసిల్థార్ నాగ భవని ఎంపీడివో కారాలయంలో ఎంపిడివో సత్యనారాయణ వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో అబ్దుల్ మాలిక్ ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ నీలిమ గూడూరు సర్కిల్ కార్యాలయంలో ఎస్సై గిరిధర్ రెడ్డి ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ రవికుమార్ సామాజీక ఆరోగ్య కేంద్రంలో సూపరిండెంట్ డాక్టర్ వీరన్న అయోద్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ యమునా తీగవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కిరణ్ అడవి శాఖ కార్యాలయంలో రేంజర్ సురేష్ ఉదయశ్రీ మండల సమాఖ్య కార్యాలయంలో ఎపియం వీరయ్య జడ్పిఎస్ఎస్ బాలికలు హైస్కల్ లో హెచ్ఎం సూజాత జడ్పిఎస్ఎస్ బాలురు హైస్కూల్‌లో హెచ్ఎం సత్యనారాయణ జాతీయ జెండా ఎగరవేశారు.

## నడికూడలో

**నడికూడ/ప్రజాపక్షం:** నడికూడ మండలంలోని గ్రామాలలో ఘనంగా గణతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా కన్నుల పండువగా చేయగా, తహసిల్దార్ కార్యాలయంలోతహసిల్దార్ రాణి త్రివర్ణ పతాకవిష్కరణ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామకృష్ణ, మండల కేంద్రంలోని రైతు వేదిక యందు ఎంఏఓ జయసింగ్, మండల కేంద్రంలోని పశు వైద్యశాల ఆవరణ యందు పశు వైద్యాధికారి శ్రీరామ్ త్రివర్ణ పతాకవిష్కరణ చేశారు. మండల కేంద్రంలోని జీపి ఆవరణలో సర్పంచ్ కుడ్ల మలహాల్ రావు జాతీయ త్రివర్ణ పతాకావిష్కరణ చేశారు. వివిధ పార్టీల నాయకుల, యూత్ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ త్రివర్ణ పతాకావిష్కరణ చేశారు. మండలంలోని గ్రామాలలో జాతీయ త్రివర్ణ పతాకావిష్కరణ మహోత్సవంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పలు పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఆశ వర్కర్లు, ఆటో డ్రైవర్లు, యూత్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పాలకుర్తి లో

**ప్రజాపక్షం/పాలకుర్తి :** గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, తహశిల్దార్ కార్యాలయంలో తహశిల్దార్ సరస్వతి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వేదవతి, పోలీస్ స్టేషన్‌లో సీఐ జానకీ రాంరెడ్డి, పాలకుర్తి, చెన్నూర్ వసతి గృహాలలో వార్డెన్‌లు రామనర్సయ్య, శ్రీనివాస్, మార్కెట్ కార్యాలయంలో కమిటి చైర్మన్ మంజుల భాస్కర్, కాంగ్రెస్ కార్యాలయంలో మండల అద్యక్షుడు కుమారస్వామి, బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నవీన్, రవి కుమార్, దేవస్థాన ఆవరణలో సూపరిండెంట్ వెంకటయ్య, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, ఇతరుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు.

## కొడకండలో

**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండల కేంద్రంతోపాటు, మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంఆర్‌వో కార్యాలయంలో చంద్రమోహన్, ఉప కోశాధికారి కార్యాలయంలో రాములు, పోలీస్ స్టేషన్‌లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎంఆర్‌సీ కార్యాలయం, పశు వైద్యశాలలో, ఏఎంసీ కార్యాలయంలో, గ్రామ పంచాయతి కార్యాలయంలో కార్యదర్శి మహేష్, పాకాల గ్రామ పంచాయితి కార్యాలయంలో కార్యదర్శి బయన్న, మండలంలోని వివిధ గ్రామాలలో ఆయా గ్రామ పంచాయతి కార్యాదర్శులు, అంబేద్కర్ యువజన సంఘాల ఆటో యూనియన్లు, కాంగ్రెస్ కార్యాలయాలు, బీఆర్ఎస్, బీజేపి కార్యాలయాలలో, లైబ్రరీ కార్యాలయాలలో సంబంధించిన ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయా కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## బచ్చన్నపేటలో

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాలలోను 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహశిల్దార్ హుసేన్, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మమతా బాయ్, పోలీస స్టేషన్‌లో ఎస్ఐ హమీద్, సహకార సంఘంలో అసిస్టెంట్ రిజిస్టార్ కోర్నియాల్ ఏస్, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద వ్యవసాయ శాఖ అధికారి విద్యాకర్ రెడ్డి, మండల ఆరోగ్య కేంద్రంలో డా. శ్రీనివాస్, ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్‌లలో, బ్యాంకులలో, కాంగ్రెస్ పార్టీ గద్దె వద్ద మహాత్మచారి, బీఆర్ఎస్ పార్టీ గద్దె వద్ద నరేందర్, బీజేపి పార్టీ ఆధ్వర్యంలో మహేష్, సీపీఎం కార్యాలయం వద్ద వెంకటేష్, ఇతరులు జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/ నర్సంపేట :** శ్రీ ధర్మశాస్త్ర సేవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రోజున స్థానిక నర్సంపేట పట్టణం లో కమలాపురంలో ఇటీవల మృతిచెందిన ముత్తినేని వీరన్న కుటుంబాన్ని పరామర్శించారు. శ్రీ ధర్మశాస్త్ర సేవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప సేవ ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో రూ. 1.60లక్షలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పెద్దలు మాదారాపు చంద్రశేఖరం, ఆలయ సేవ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరి కొండ మాధవ శంకర్, శ్రీ ధర్మశాస్త్ర సేవ కమిటీ అధ్యక్షులు శ్రీరాం కిరణ్, అధ్యక్షులు సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, ఆర్గనైజర్ బండారుపల్లి చెంచారావు, శ్రీధర్మశాస్త్ర సేవా కమిటీ అధ్యక్షులు శ్రీరాం కిరణ్, ఉపాధ్యక్షులు ప్రతాపని శ్రీకాంత్, కోశాధికారి గండు నవీన్, ప్రధాన కార్యదర్శి మాలె రాజేష్, చకిలం సుప్రజా శ్రీకాంత్, చెకిలం కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

## గణతంత్ర వజ్రోత్సవాల పుస్తకావిష్కరణ

**ప్రజాపక్షం / హనుమకొండ :** భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా హనుమకొండ బ్రాహ్మణ వీధిలో శారదా కృష్ణ సాహితీ సాంస్కృతిక సమితి పక్షాన భారత గణతంత్ర వజ్రోత్సవాల మదింపు పుస్తకావిష్కరణ సభ డాక్టర్ వై.నాగయ్య అధ్యక్షతన జరిగింది.బహుగ్రంధకర్త డాక్టర్ కె వెంకటి పుస్తకావిష్కరణ గావిస్తూ కాంపిటేటివ్ పరీక్షలు రాసే ఉద్యోగార్థులకు ఇందలి విషయాలు పనికి వస్తాయన్నారు.ప్రధాన వక్తగా పాల్గొన్న ఆచార్య బన్న అయిలయ్య ప్రసంగిస్తూ దేశంలోని చారిత్రాత్మక నాయకుల సమగ్ర ఆలోచనా పరంపరలు,వారి వ్యక్తిగత విషయాలు రచయిత వెలికి తీసి చెప్పాడన్నారు.అధ్యక్షత వహించిన డాక్టర్ నాగయ్య దేశ సేవలో ఏ మహనీయుని పాత్ర ఎంత ఉందో పుస్తకంలో సరిగ్గా అంచనా వేయబడింద న్నారు. కార్యక్రమ నిర్వాహకుడు డా.పల్లేరు వీరస్వామి తొలుత రచయిత సాహితీ సేవలను,వారి ఇతర రచనలను ఉటంకించారు.ఈ కార్యక్రమంలో బూర భిక్షపతి,పల్లేరు కళాధర్,మీరాస్వామి, మీసా రాజ మల్లయ్య,ఇజ్జిగిరి మల్లయ్య,నిరంజన్,కాసర్ల కవిత,ఓరుగంటి శోభ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బల్దియా కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో సోమవారం జాతీయ జెండాను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, నగర మేయర్ గుండు సుధారాణి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా శమిమ్ మసూద్, కార్పొరేటర్లు వివిధ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/రాయపర్తి :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్, మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ జి కిషన్, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు శ్రీనివాస్, స్థానిక పోలీస్‌స్టేషన్ ఎస్ఐ రాజేందర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గారే కృష్ణమూర్తి, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి జాతీయ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, రాయపర్తి టౌన్ అధ్యక్షుడు మచ్చ రమేష్, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, మాజీ జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, బందెల బాలరాజు, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపిటిసి ఐత రాంచందర్, రాయపర్తి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, చందు, మల్లేష్, చిన్నల ఉప్పలయ్య, పోగులకొండ వేణు, పనికర మల్లయ్య, ఎండి అక్బర్, గుడ్ల గురునాథం, చందు సతీష్, పెద్దగోని జీవన్, ఐత రవి, చందు, లక్ష్మణ్, ఎండి యాకూబ్, గుండె రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నర్సంపేట పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. నర్సంపేటలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఉమారాణి, ఎసిపి కార్యాలయంలో ఎసిపి రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవిచందర్, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో శ్రీనివాసరావు, మున్సిపాలిటి కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ భాస్కర్, నర్సంపేట పోలీస్ స్టేషన్‌లో టౌన్ సిఐ శ్రీనివాస్, ఎక్సైజ్ సిఐ నరేష్‌రెడ్డిలతో పాటు ప్రభుత్వపాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ సెంటర్‌లలో టీచర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# కార్మిక కర్షకులను దోపిడీ చేసే చట్టాలను ఉపసంహరించాలి

### కార్పొరేట్ శక్తులకు మోదీప్రభుత్వం ఊడిగం

### ఎస్‌కెఎం ఆధ్వర్యంలో రైతు కార్మిక సంఘాల నిరసన బైక్ ర్యాలీ

**ప్రజాపక్షం/ వరంగల్ :** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రైతు కార్మిక కూలి వ్యతిరేక చట్టాలను రూపొందించి పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ ఊడిగం చేస్తున్నదని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్, జిల్లా కన్వీనర్లు సోమిరెడ్డి శ్రీనివాస్, రాచర్ల బాలరాజు, ఏఐసిటియు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నర్ర ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామిలు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా వరంగల్ లోని హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి మండి బజార్ వరకు రైతు కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు నిరసన బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చిన కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం ఒకే దేశం ఒకే విధానం అంటూ దేశాన్ని దోచుకునే పెట్టుబడుదారులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాల రూపకల్పన చేస్తూ ఉత్పత్తిలో కీలక భూమిక పోషించే కార్మిక వర్గాన్ని, వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ అధికార పబ్బం గడుపుకుంటున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులకు వంద రోజుల గ్యారెంటీ పని కల్పించే గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మార్చివేసి వికసిత్ భారత్ జిరామ్ జి పథకంగా మార్చి కేంద్ర వాటాను 60 శాతానికి తగ్గించి రాష్ట్ర వాటాను 40 శాతానికి పెంచి వ్యవసాయ కార్మికులకు తీవ్రమైన నష్టాన్ని చేకూర్చుతున్నదన్నారు. రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం చేయకుండా రైతులకు హాని కలిగించే నూతన విత్తన, విద్యుత్ చట్టాలను తీసుకురావడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎన్నో పోరాటాలతో సాధించుకున్న కార్మిక హక్కులను హరిస్తూ నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి విధానాలను చట్టాలను మానుకోవాలని లేకపోతే ప్రజా ఉద్యమాలు ఉధృతం కాక తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కార్మిక సంఘాల జిల్లా నాయకులు ఐతం నాగేష్, సాంబయ్య, మహమ్మద్ మెహబూబ్ పాషా, మొకిడే పీరయ్య, పరిమళ గోవర్ధన్, రాజు, ఎగ్గని మల్లికార్జున్, రఫీ, కమలాకర్, రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ ఫలాలు అందేవరకు పోరాటాలే మార్గం

### బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



**ప్రజాపక్షం/ వరంగల్ :** పాలకులు అవలంభిస్తున్న ధనికవర్గాల అనుకూల విధానాల వలన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 77 ఏళ్లు కావస్తున్న సామాన్య ప్రజలకు నేటికీ రాజ్యాంగ ఫలాలు అందలేదని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. వరంగల్ కొత్తవాడలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన వెంకట్రాములు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో రచించిన రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి వచ్చిందని కుల,మత, లింగ, వర్ణ వివక్షలు లేకుండా ప్రజలందరికీ సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికత, విద్యా, ఉపాధి మొదలైన ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో కలిపించారన్నారు. కానీ పాలకుల విధానాలతో దేశ సంపద కార్పొరేట్ శక్తుల గుప్పిట్లో బందీ అయిందని, ఆర్థిక అసమానతలు అంతులేకుండా పెరిగి ధనవంతులు వందల వేల కోట్ల కుబేరులుగా, పేదవారు మరింత పేదలుగా దుర్భరంగా జీవిస్తున్నారు. బిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీలకు రాజ్యాధికారం నేటికి అందని ద్రాక్షగానే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సామల రమేష్, ఎండి అక్బర్, లింగబత్తిని శంకర్, ఆడెపు దేవేందర్, ఎం.కుమార్, తాటిపాముల నర్సయ్య, బాసబత్తిని శంకరయ్య, జహంగీర్, రాజేంద్రచారి, ప్రశాంత్, రమాదేవి, పుణ్యవతి, పద్మ, ప్రియాంక, రజిత, రమా, రాణి, స్వరూప, అనూష తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సస్పెన్షన్.. కాంగ్రెస్ ఆహ్వానం



**ప్రజాపక్షం/నెక్కొండ :** నర్సంపేటలో రాజకీయ వేడి పెరిగింది. నర్సంపేట నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ పిఏసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డిని భారత రాష్ట్ర సమితి సస్పెండ్ చేయడం ఆ పార్టీ చేసిన తొందరపాటు నిర్ణయమేనని ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. సస్పెన్షన్ అనంతరం కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి తన అనుచరులతో కలిసి స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో నర్సంపేట ఎంఎల్ఎ దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాధవరెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన, అభివృద్ధి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలవుతున్నాయని, ప్రజల నమ్మకాన్ని కోల్పోయిన పార్టీల నుండి నాయకులు బయటకు కావడం సహజమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, కోశాధికారి కెవి సుబ్బారెడ్డి, ఒబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మార్కెట్ డైరెక్టర్లు రావుల మైపాల్‌రెడ్డి, బొమ్మెరబోయిన రమేష్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సింగం ప్రశాంత్, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా శ్రీపాల్‌రెడ్డి, పాల్గొన్నారు.

# అఖిల భారత నిరసన దినం కరపత్రం విడుదల



**ప్రజాపక్షం/ నర్సంపేట :** కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలపై పోరాడాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చంద్రన్న అన్నారు. సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో జనవరి 28న జిల్లా కేంద్రాలలో జరుగు అఖిలభారత నిరసన దినం కరపత్రాన్ని సోమవారం నర్సంపేటలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన మోదీ, రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ జనవరి 28న దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల కేంద్రాలలో అఖిలభారత నిరసన దినంగా ఆందోళన నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు, డివిజన్ నాయకులు కత్తుల కొమురయ్య, భానోత్ జవహర్లాల్, రాజేందర్, మనోహర్, ఖలీల్, మంగ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**ప్రజాపక్షం/మెదక్:** జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రాంగణంలో గణతంత్ర్య వేడుకలు మాజీ డిప్యూటి స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారూక్‌హుస్సేన్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ లావణ్యరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌లు బట్టి జగపతి, కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, కృష్ణాగౌడ్, లింగారెడ్డి, జుబేర్ అహ్మద్, మాజీ కౌన్సిలర్లు ఆర్‌కే శ్రీనివాస్, వంజరి జయరాజ్, భీమరి కిషోర్, సోహెల్, చంద్రకళ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.





**రేగోడ్:** మండల కేంద్రంలోని ఆయా గ్రామాల్లో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు అనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ దత్తు రెడ్డి పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై పోచయ్య, ఎంపీడీవో సీతారామవ్వ, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వైద్యాధికారి వికాస్, శ్వేత,ఎంఈఓ కార్యాలయం వద్ద మండల విద్యాధికారి గురునాథ్,ఇందిరా క్రాంతి పథకం కార్యాలయం వద్ద ఏపిఎం సాయిలు గాంధీ చౌక్ వద్ద గ్రామపంచాతీ వద మండల సర్పంచల ఫోరం అధ్యక్షులు పర్వీన్ సుల్తాన్, బిజెపి వద్ద సతీష్ గౌడ్ నరసింహ చారి, టిఆర్ఎస్ వద్ద రాయచోటి సుభాష్ జెండా ఆవిష్కరణ చేశారు కార్యక్రమంలో నాయకులు ఉప్పరి సర్పంచ్ ధనలక్ష్మ మల్లికార్జున్, వట్టిపల్లి మార్కెట్ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా, మాజీకోఆప్షన్ చోటు మియా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దిగంబరు,రాధాకిషన్ గుప్తా, శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు.

**శివ్వంపేట :** గణతంత్ర్య దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరిగాయి. తహాశీల్దార్ కార్యాలయం ముందు తహశీల్దార్ కమలాద్రి, ఎంపీడీఓ కార్యాలయం ముందు ఎంపీడీఓ వెంకటలక్ష్మ మ్మ, ఎంఆర్‌సీ కార్యాలయం వద్ద ఎంఈఓ బుచ్యా నాయక్, కళాశాల ముందు ప్రిన్సిపల్ డాక్టర్ శైలజ, ప్రభుత్వ ఆసుపత్రి ముందు డాక్టర్ సాయిసౌమ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై మధుకర్‌రెడ్డి, పీఏసీఎస్ ముందు సీఈఓ మధు, గ్రామపంచాయతీ ముందు కార్యదర్శి రమాదేవి, ఈ కార్యక్రమంలో ఉపతహాశీల్దార్ షఫియోద్దిన్, సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, ఉపసర్పంచ్ మల్లేశ్, ఎంపీఓ తిరుపతిరెడ్డి, సీని యర్ అసిస్టెంట్ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**జగదేవ్‌పూర్:** జగదేవ్‌పూర్ మండలంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు సోమవారం గణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, రాజకీయ పార్టీ, కులసంఘాల కార్యాలయాలు, కాగా మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో గ్రామ సభ నిర్వహించి ఉపాధిహామీ పథకం పేరు పాత పద్దతిలోనే కొనసాగించాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు.

7వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శ్రీకాంత్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో ప్రవీన్, బెజ్జంకి, తోటపల్లి పిహెచ్‌సిలలో వైద్యాధికారులు మాధురి,కృష్ణతేజ,గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ బొల్లం శ్రీధర్, మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయితీల్లో సర్పంచ్‌లు,మహిళా సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.



## రాజ్యాంగాన్ని గౌరవించేది బిజెపి

**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా,భారత రాజ్యాంగానికి కట్టుబడి పాలన కొనసాగించే ఏకైక పార్టీ బిజెపి పార్టీనేనని సిద్దిపేట జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ అన్నారు. సిద్దిపేట జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని గౌరవించేది బిజెపి మాత్రమేనని,అంబేద్కర్ బాటలోనే ప్రధాని మోడి పాలన కొనసాగిస్తున్నారని,బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వంగ రాంచంద్రారెడ్డి,గుండ్ల జనార్ధన్,బాసంగారి వెంకట్,గోనె మార్కండేయులు,సంతోష్ తదితరులు పాల్గోన్నారు.

## నర్సంపేట నుండి మేడారంకు ప్రత్యేక బస్సుల ప్రారంభోత్సవం

**ప్రజాపక్షం/నర్సంపేట:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో బస్టాండ్ క్యాంపు నుండి మేడారం జాతర ప్రత్యేక బస్సును నర్సంపేట టౌన్ సిఐ శ్రీనివాస్, డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీలు ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిధి గా వచ్చిన సిఐని శాలువా సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. మేడారం ప్రత్యేక బూత్ ల వద్ద డ్యూటీ చేసే ఉద్యోగులకు టీ షర్ట్స్, టోపీలు అందించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రయాణికులు ఆర్టీసీ ప్రతి మనిషికి తమ ప్రత్యేక బస్సులో మేడారం ప్రయాణం చేయడం ద్వారా అమ్మవార్ల గద్దెల సమీపం వరకు చేరుకోగలరన్నారు. ఆర్టీసీలో ప్రయాణంలో సురక్షితమన్నారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డి, డిపో ఉద్యోగులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## "నాయి బ్రాహ్మణుల భవనంకు నిధులను అందించండి"

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** వైద్యవృత్తిని ప్రపంచానికి పరిచయం చేసిన వృత్తిగా, నేటి డాక్టర్లకు తీసిపోకుండ ప్రత్యక్ష సేవలు చేసే కులవృత్తి దారులు నాయి బ్రాహ్మణులు అని, ఆరోగ్య విషయంలో రాజీలేని సేవలు చేసే నాయి బ్రాహ్మణులను ప్రభుత్వం తరుపున చేయుత అందించాలని, సమాజంలో తరతరాలుగా వివక్షకు గురవుతున్న నాయిబ్రాహ్మణులు రాజకీయంగా ఎదుగేందుకు ప్రభుత్వాలు కృషిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు నాయిబ్రాహ్మణ సేవా సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి, ధూల్మిట్ట మండల గౌరవ అధ్యక్షులు కొండూరి సతీష్‌కుమార్. వివిధ కార్యక్రమాలలో భాగంగా ధూల్మిట్ట మండలకేంద్రంకు వచ్చిన యాదాద్రి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి ధూల్మిట్ట మండల నాయిబ్రాహ్మణ సంఘం ఆద్వర్యంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొండూరి సతీష్‌కుమార్ సమక్షంలో ధూల్మిట్ట నాయిబ్రాహ్మణ కమ్యూనిటీ భవనంకు నిధులను అందించాలని కోరుతూ, ఉమ్మడి మద్దూరు మండల తాజా మాజీ జడ్పిటీసి గిరి కొండల్ రెడ్డి, జాలపల్లి గ్రామ సర్పంచ్, జనగామ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్, ధూల్మిట్ట సర్పంచ్ గునుకుల లీల జగన్‌మోహన్ రెడ్డితో పాటుగా స్థానిక నాయకులతో కలసి యాదాద్రి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. దీనిపై ఎంపి కిరణ్ కుమార్ రెడ్డి నిధులు అందిస్తానని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా నాయిబ్రాహ్మణ సేవా సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి, ధూల్మిట్ట మండల గౌరవ అధ్యక్షులు కొండూరి సతీష్‌కుమార్, మాట్లాడుతూ... వైద్యవృత్తిని ప్రపంచానికి పరిచయం చేసిన వృత్తిగా, నేటి డాక్టర్లకు తీసిపోకుండ ప్రత్యక్ష సేవలు చేసే కులవృత్తి దారులు నాయి బ్రాహ్మణులు అని, ఆరోగ్య విషయంలో రాజీలేని సేవలు చేసే తమ నాయిబ్రాహ్మణులకు నేడు భరోసలేని జీవితాలు జడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ నాయిబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్‌కోసం ఎంపి కిరణ్ కుమార్ రెడ్డి నిధులు అందిస్తానని హామి పట్ల తరుపున జిల్లా ప్రధాన కార్యదర్శి,కోశాధికారులు సతీష్‌కుమార్, రా జ్‌కుమార్‌లు, తరుపున సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుమార్ గౌడ్, నాయి బ్రాహ్మణ కులస్థులు కొండూరి శ్రీహరి, స్వామి తదితరులు పాల్గోన్నారు.



## రాజ్యాంగ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు పూనుకోవాలి

ప్రజాపక్షం/ నర్సంపేట : 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి భారతీయుడు రాజ్యాంగ పరిరక్షణకు పూనుకోవలసిన అవసరం ఉందని లేకపోతే రాజ్యాంగం నిర్వీర్యం అవుతుందని బిసి హక్కులసాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. నల్లబెల్లి మండల కేంద్రంలోని 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ ప్రాంతాలలో త్రివర్ణ పతాక ఆవిష్కరణకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో కుమారస్వామి మాట్లాడుతూ వివిధ జాతుల స్వచ్ఛంద సమాఖ్యగా మతాతీత రాజ్యాంగ ఏర్పడిన రాజ్యాంగానికి బిజెపి మోదీ ప్రభుత్వం వలన పెను ప్రమాదం ఏర్పడిందని అన్నారు. దేశంలో మత ప్రాతిపదికన విభజన విద్వేషపూరిత రాజకీయాలకు కుట్రలకు తెరదీశారని ఆయన అన్నారు. ప్రతి మనిషికి తమ మత విశ్వాసాలు ఉంటాయనీ అవి వ్యక్తిగతమైనవి అని రాజ్యాంగమే



చెపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగేల్లి జ్యోతి ప్రకాష్ , మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం, మాజీ ఎంపీటీసీలు జన్ను జయరావు, వై నాల వీరస్వామి, వార్డు మెంబర్లు కనుక నవీన్, సామల రాజు, సామల దేవేందర్, సామల సునిల్, కనకం రాజశేఖర్, మహేష్, జన్ను ప్రకాష్, పరికి కోర్నేలు, నాగేల్లి సురేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దర్జాగా ఇసుక పిల్టర్ దందా

**ప్రజాపక్షం/కంది:**కంది మండలం ఎర్దనూర్ ,బ్యాతల్ గ్రామ శివారు నక్క వాగులో ఇసుక పీల్టర్ ల దంద జోరుగా సాగుతుంది. అధికారులు మాత్రం చూసి చూడనట్లు వదిలిపెడుతున్నారు. పెద్ద పెద్ద హిటాచ్‌ల సహాయంతో నక్క వాగులో నుంచి మట్టిని తీసీ కృత్రి ఇసుక తయారు చేయుచున్నారు. ఒక రోజు పదుల సంఖ్యలో ఇసుక లారీలు నింపుతున్నారు. అదే విధంగా అసైన్మెంట్ భూములలో నుంచి మట్టిని తీసి ఇట్టుక బట్టీలకు తరలిస్తున్నారు. అదికారులకు మాత్రం అన్ని తెలిపి కూడ మాకేమి సంబందం లేదు అన్నాటుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు వాపోతున్నారు. ఇలా చేస్తున్న వారి పైన కట్టిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## మున్నూరుకాపుల సంఘాలకు మరింత కృషి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మున్నూరుకాపుల సంఘాల అభివృద్ధికి కృషి చేస్తానని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాద్యాక్షులు కల్లూరి హనుమంతరావు అన్నారు. సోమవారం మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణకు, మున్నూరుకాపు ప్రతినిధులకు నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్‌లు, మెమొంటోలు అందించి మున్నూరుకాపులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో మున్నూరుకాపు సంఘాలను ఏర్పాటు చేసి మున్నూరులను రాజకీయ చైతన్యవంతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు కల్లూరి ముత్యాలు, కల్లూరి సహదేవ్, పైనం నర్సింలు, కల్లూరి సత్యకళకృష్ణ, వజ్జరాజు, సానె ఆనంద్ తదితరులు ఉన్నారు.

## మాజీ మంత్రిని కలిసిన తోటపల్లి పంచాయతీ పాలకవర్గం..

**ప్రజాపక్షం/బెజ్జంకి:**మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన పంచాయితీ పాలకవర్గ సభ్యులు సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలువగా నూతన సర్పంచ్ కవ్వంపల్లి అశ్విని శ్రీనివాస్,ఉప సర్పంచ్ నాంపల్లి శంకర్‌లతో పాటు వార్డు సభ్యులను మంత్రి అభినందించి శాలువాతో సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.స్థానిక పిహెచ్‌సిలో స్టాప్ నర్సు,ల్యాబ్ టెక్నిషియన్‌లు లేక ఇబ్బందులు పడుతున్నామని తెలుపడంతో జిల్లా వైద్యశాఖ అధికారితో మాట్లాడి త్వరితగతిన భర్త అయ్యేలా చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు బోయినిపల్లి శ్రీనివాస్ రావు,తన్నీరు గౌతం రావు,రేవోజు రాజ్ కుమార్,కొండ కనుకయ్య,మాశం శ్రీనివాస్,బోయినిపల్లి సాయికృష్ణ రావు తదితరులు పాల్గోన్నారు.

## సిద్దిపేట త్రీటౌన్ నూతన ఇన్స్పెక్టర్‌గా లక్ష్మి బాబు..

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట పట్టణ త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ ఇన్స్పెక్టర్‌గా లక్ష్మి బాబు ఆదివారం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట పట్టణ త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణ,ప్రజలకు సత్వర న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని,ప్రజలు పోలీసులకు మధ్య స్నేహపూర్వక సంబంధాలు మరింత బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సహకారంతో పోలీస్‌స్టేషన్ మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ,శాంతియుత వాతావరణాన్ని కొనసాగించేందుకు అన్ని చర్యలు తీసుకుంటానన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ వ్యవసాయ మార్కెట్‌లో జెండా ఆవిష్కరణ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హమాలీ కార్మికులకు యూనిఫామ్‌లు పంపిణీ చేసి కార్మికుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ నాయకులు చల్లా శ్రీపాల్‌రెడ్డి, పాపిరెడ్డి, మెరుగు విజయ్, చల్లా రఘోత్తంరెడ్డి, కొణిజేటి బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు. అలాగే మార్కెట్ డైరెక్టర్లు దొడ్డ విజయ్, తాళ్లూరి నర్సింహా స్వామి, రావుల మహిపాల్‌రెడ్డి, దుదిమెట్ల కొమురయ్య, కొన్సత్ నైజాం, జమ్ముల సోమయ్య, బొమ్మెరబోయిన రమేష్, మహమ్మద్ ఖలీల్, మార్కెట్ సెక్రటరీ కృష్ణ మినన్‌రావుతో పాటు వ్యాపారస్తులు, కార్యాలయ సిబ్బంది, హమాలీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

**నల్లబెల్లి:**వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ప్రభుత్వ కార్యాలయలతో పాటు రాజకీయ పార్టీ కార్యాలయలల్లో జాతీయ జెండాను ఎగుర వేశారు . తహసిల్థార్ కార్యాలయంలో తహసిల్థార్ ఎం.కృష్ణ ,ఎంపిడిఓ కార్యాలయం ,పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వి.గోవర్థన్, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నర్సంపేట మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ,బిజెపి పార్టీ కార్యాలయంలో తడుక వినయ్‌గౌడ్ జాతీయ ,మండలంలోని 29 గ్రామ పంచాయితిలలో జెండాలను ఎగుర వేశారు . ఈ కార్యక్రమంలో జడ్పి మాజీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న ,బిఆర్ఎస్ మండల పార్టీ బానోతు సారంగ పాణి ,చెట్టుపల్లి మురళీధర్ తదితరులు పాల్గోన్నా

**ఖానాపూర్:** గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మండల ప్రజా పరిషత్ మండల అభివృద్ధి అధికారి అద్వైతం, మండల తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు నంగునూరి రమేష్, డిప్యూటీ తహసీల్దారు రాజారేణుక, ఖానాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి సట్ల సుప్రజ జాతీయ జెండాను ఆవిష్కరించి ఖానాపురం మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ గ్రామ సర్పంచ్ దాసరి రమేస్, ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు కందుల రమాదేవి, కామిశెట్టి లక్ష్మి, మహమ్మద్ హజార్, వేములపల్లి వెంకట ప్రసాద్, చలిగంటి మల్లికార్జున్, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.



# భారత ప్రజల గర్వించదగిన గొప్ప రాజ్యాంగం మనది

## గునుకుల లీల జగన్‌మోహన్ రెడ్డి



**ప్రజాపక్షం/మద్దూరు/ ధూల్మిట్ట:** సుదీర్ఘకాలం పరాయి పాలనలో ఉన్న భారతావనికి ఎందరో మహాత్ములు, గొప్ప వ్యక్తుల త్యాగ ఫలితాలతో 1947 అగస్టు 15న స్వాతంత్ర్య భారతదేశంగా అవతరించింది.దేశాన్ని ఒకే తాటిపై నడిపించే రాజ్యాంగం కావాలని, రెండు సంవత్సరాల 11నెలల 17 రోజుల్లో భారతరాజ్యాంగాని డాక్టర్.బి.ఆర్ అంబేడ్కర్ ఆద్వర్యంలో మరెందరో ముఖ్యులతో కలిసి రూపొందించారు.1950 జనవరి 26న మన దేశంలో రాజ్యంగా అమలైంది. దీని ప్రకారం 'భారత ప్రజాస్వామ్య సర్వసత్తాక ఘణతంత్ర దేశంగా ఆవిర్భవించిందని, భారతదేశ ప్రజలంత తల ఎత్తుకొని సగర్వంగా గర్వించదగినటి వంటి గొప్ప రాజ్యాంగం మన దేశానిదని ధూల్మిట్ట గ్రామ సర్పంచ్ గునుకుల లీల జగన్‌మోహన్ రెడ్డి, తహశీల్ధార్ శ్యామ్, ధూల్మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎచ్ఎం కరునాకర్ రెడ్డి, ధూల్మిట్ట మండల నాయిబ్రహ్మణ గౌరవ అధ్యక్షులు, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొండూరి సతీష్ కుమార్‌లు అన్నారు. మద్దూరు, ధూల్మిట్ట మండలాల లోని అన్ని గ్రామాలలో నూతన సర్పంచ్‌లు, అధికారులు, ప్రజా ప్రతినిధులతో పాటుగా, వివిధ కుల,యువజన,ప్రజా సంఘూల ఆద్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ధూల్మిట్ట మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్ధార్ శ్యామ్, గ్రామ పంచాయితీలో ధూల్మిట్ట గ్రామ సర్పంచ్ గునుకుల లీల జగన్‌మోహన్ రెడ్డి, ఉమ్మడి మద్దూరు మండల పోలీస్టేషన్‌లో ఎస్.ఐ ఆసిఫ్, ధూల్మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎచ్ఎం కరునాకర్ రెడ్డి, ధూల్మిట్ట మండల నాయిబ్రహ్మణ సంఘం ఆద్వర్యంలో అధ్యక్షులు కొండూరు అరవింద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ధూల్మిట్ట జిల్లా పరిషత ఉన్నత పాఠశాలలో 26వ జనవరి పురస్కరించుకుని నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నారు. ఆటలపోటీలలో గెలుపోంది క్రీడాకారులకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... నేటి విద్యార్థులు త్యాగధనుల ఆశయాలకు అనుగూనంగా నేటి సమాజంలో ముందుకు సాగాలని వారు పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయితీల పాలకవర్గం సభ్యులు, వివిధ కుల,యువజన, ప్రజా సంఘూల నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# కార్మిక కర్షకులను దోపిడి చేసే చట్టాలను ఉపసంహరించాలి

## ఎస్‌కెఎం ఆధ్వర్యంలో రైతు కార్మిక సంఘూల నిరసన బైక్ ర్యాలీ



ప్రజాపక్షం/ వరంగల్: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతు కార్మిక కూలి వ్యతిరేక చట్టాలను రూపొందించి పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ ఊడిగం చేస్తున్నదని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్, జిల్లా కన్వీనర్లు సోమిరెడ్డి శ్రీనివాస్, రాచర్ల బాలరాజు, ఏఐసిటియు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నర్ర ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామిలు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా వరంగల్ లోని హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి మండి బజార్ వరకు రైతు కార్మిక సంఘూల నాయకులు, కార్యకర్తలు నిరసన బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చిన కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం ఒకే దేశం ఒకే విధానం అంటూ దేశాన్ని దోచుకునే పెట్టుబడుదారులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాల రూపకల్పన చేస్తూ ఉత్పత్తిలో కీలక భూమిక పోషించే కార్మిక వర్గాన్ని, వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ అధికార పబ్బం గడుపుకుంటున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులకు వంద రోజుల గ్యారెంటీ పని కల్పించే గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మార్చివేసి వికసిత్ భారత్ జిరామ్ జి పథకంగా మార్చి కేంద్ర వాటాను 60 శాతానికి తగ్గించి రాష్ట్ర వాటాను 40 శాతానికి పెంచి వ్యవసాయ కార్మికులకు తీవ్రమైన నష్టాన్ని చేకూర్చుతున్నదన్నారు. రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం చేయకుండా రైతులకు హాని కలిగించే నూతన విత్తన, విద్యుత్ చట్టాలను తీసుకురావడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎన్నో పోరాటాలతో సాధించుకున్న కార్మిక హక్కులను హరిస్తూ నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి విధానాలను చట్టాలను మానుకోవాలని లేకపోతే ప్రజా ఉద్యమాలు ఉధృతం కాక తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కార్మిక సంఘూల జిల్లా నాయకులు ఐతం నాగేష్, సోమిడి సాంబయ్య, మహమ్మద్ మెహబూబ్ పాషా, మొకిడే పీరయ్య, పరిమళ గోవర్ధన్, రాజు, ఎగ్గని మల్లికార్జున్, రఫీ, బొజ్జం కమలాకర్, రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది



**ప్రజాపక్షం/నెక్కొండ:**గణతంత్ర దినోత్సవం భారత ప్రజాస్వామ్యానికి ప్రతీక గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు వేముల రాజ్‌కుమార్ నెక్కొండ వ్యవసాయ మార్కెట్‌లో చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిధిగి టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి హాజరయ్యారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ యాసం లావణ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మహేందర్, సర్కిల్ కార్యాలయంలో సిఐ సన్నాయిల శ్రీనివాస్, వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయాధికారి నాగరాజు, మేజర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ఎంఈవో కార్యాలయంలో ఎంఈఓ రవి, పిఏసిఎస్‌లో సిఈఓ మోడెం సురేష్‌లతో పాటు ప్రయివేట్ ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో కార్యాలయంలో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించిన సందర్భంగా వారందరూ మాట్లాడుతూ ఈ కార్యక్రమాలలో మార్కెట్ కార్యదర్శి కృష్ణ మీనన్, డిప్యూటీ తహసీల్దారు పాలకొండ రవి, తహసీల్దారు కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ జోరు శ్యామ్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ హంస నరేందర్, ఏపిఓ జాకబ్, ఏపిఎం కిరణ్, మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి దయ్యాల సదానందం, పోస్టాఫీస్ మేనేజర్ రత్నమాల, రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కుమార్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, చల్లా చెన్నకేశవరెడ్డి, చల్లా శ్రీపాల్‌రెడ్డి, చల్ల రఘోత్తంరెడ్డి, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మెరీడియన్ పాఠశాలకు తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్...

**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:**సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మెరీడియన్ పాఠశాలకు పర్యావరణ పరిరక్షణలో చేసిన విశిష్ట సేవలకు గాను తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి చేతుల మీదుగా మెరీడియన్ పాఠశాల ప్రిన్సిపాల్ రాజేందర్‌రెడ్డి ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించేందుకు నిర్వహించిన కార్యక్రమాలు చెట్లు నాటడం,పరిశుభ్రత,పర్యావరణ పరిరక్షణపై అవగాహన వంటి సేవలకు గుర్తింపు లభించిందన్నారు. సమాజంలో మాకు మరింత బాధ్యత పెరిగిందని,విద్యార్థులను పర్యావరణ పరిరక్షణలో బాధ్యాతాయుత పౌరులుగా తీర్చిదిద్దడమే పాఠశాల ప్రధాన లక్ష్యమని,భవిష్యత్తులో సమాజ శ్రేయస్సు కొరకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కోన్నారుపేర్కోన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/రాయపర్తి:**మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఐత కుమార్ అనారోగ్యంతో హన్మకొండలోని విశ్వాస్ హాస్పటల్‌లో చికిత్స తీసుకుంటుండగా సోమవారం బాధిత కుటుంబాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి రూ.3వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతాకుల రంగారెడ్డి, అధికార ప్రతినిధి తాళ్లపల్లి సంతోష్‌గౌడ్, ఐత రాంచందర్, చందు రాము, గజవెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, భాషబోయిన ఎల్లయ్య, ఐత కుమార్, ఐత రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి వ్యక్తి ముందుకు రావాలి

**ప్రజాపక్షం/నల్లబెలి:** భారతీయు ప్రజలందరు రాజ్యాంగ పరిరక్షణకు ముందుకు రావాలని బిసిహక్కుల జిల్లా కార్యదర్శి చింతకింది కుమారస్వామి కోరారు . సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ సందర్బంగా వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి స్థానిక సర్పంచు నాగెల్లి జ్యోతిప్రకాష్‌తో కలిసి పూల మాల వేశారు . ఈ సందర్బంగా బిసిహక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ వివిధ జాతుల స్వచ్చంద సమాఖ్యగా మతాతీత రాజ్యాంగ ఏర్పడిన రాజ్యాంగానికి బిజెపి మోడి ప్రభుత్వంతో పెను ప్రమాదం ఏర్పాడిందని చెప్పారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు నానబోయిన రాజారాం ,మాజీ ఎంపిటిసి జయరావు ,వైనాల వీరస్వామి ,వార్డు సభ్యులు నవీన్ ,సామల రాజు ,రాజశేఖర్ ,దేవేంధర్ ,సునిల్ ,పరికి కోర్నేల్ తదితరులు పాల్గోన్నారు .

# ధూల్మిట్ట ప్రభుత్వ పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట:** ధూల్మిట్ట మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీటి అవసరాల కోసం యాదాద్రి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తన ఎంపి నిధుల నుండి 1లక్ష 20వేల రూపాయలతో వాటర్ ప్లంట్ ఏర్పాటు చేసి, 26 జనవరిని పురస్కరించుకుని ధూల్మిట్ట సర్పంచ్ గునుకుల లీల జగన్‌మోహన్ రెడ్డితో పాటుగా, ధూల్మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరునాకర్ రెడ్డి, తాజామాజీ జడ్పిటీసి గిరి కొండల్ రెడ్డి, జాలపల్లి గ్రామ సర్పంచ్, జనగామ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్, స్థానిక నాయకులతో కలసి ప్రారంభించారు. గతంలో ధూల్మిట్ట పాఠశాలకు వచ్చిన సందర్బంలో ఎంపి కిరణ్ కుమార్ రెడ్డి ఇచ్చిన హామిని నెలల వ్యవది లోనే ఇలా అందించ్చారు. ఈ సందర్భంగా ఎంపి కిరణ్ కుమార్ రెడ్డి తన ఎంపి నిధుల నుండి పాఠశాలలో వాటర్ ప్లాంట్ ఏర్పటుపై పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ధూల్మిట్ట సర్పంచ్ గునుకుల లీల జగన్ మోహన్ రెడ్డితో పాటుగా, ధూల్మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరునాకర్ రెడ్డి, కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

సొంత ఇంటి కల నెరవేర్చాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. 202425 సంవత్సరంలో ఇంటిస్థలాలు ఉన్న 11 వేల 575 మంది అర్హులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించామని, ఈ జనవరి నాటికి వివిధ దశలలో ఉన్న 6059 గృహాలకు 128 కోట్ల 88 లక్షల రూపాయలు లబ్ధిదారులకు చెల్లించినట్లు తెలిపారు.

గత వానాకాలం సీజన్ లో 322 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 3 లక్షల 33 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని, ఇందులో దొడ్డు రకం ధాన్యం ఒక లక్షా 90 వేల 720 మెట్రిక్ టన్నులు కాగా, సన్న రకం ధాన్యం ఒక లక్షా 42 వేల 346 మెట్రిక్ టన్నులు, ధాన్యం విక్రయించిన 63 వేల 830 మంది రైతులకు 795.67 కోట్ల రూపాయలను ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 3 లక్షల 18 వేల 436 రేషన్ కార్డులకు ప్రతి నెలా 5 వేల 600 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం రేషన్ దూకాణాల ద్వారా పంపిణి చేస్తున్నామని తెలిపారు. గత సంవత్సర కాలంలో 6 వేల 453 ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిల్లో జరిగాయి. అందులో 290 ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరగడం విశేషమన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా జిల్లాలోని మహిళలందరికీ 6 నెలలకు ఒకసారి సుమారు 40 వేల రూపాయల ఖరీదైన 54 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా చేయించడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. 3 లక్షల 17 వేలా 541 మంది మహిళలకు వైద్య పరీక్షలు పూర్తయ్యాయి.

ఒక లక్ష 9 వేల 548 మంది మహిళలు రెండవసారి ఆరోగ్య మహిళ సేవలను వినియోగించుకున్నారన్నారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు జిల్లా యంత్రాంగం విభిన్న కార్యక్రమాలతో ముందుకెళ్తోందన్నారు. బ్రిక్స్ టు బుక్స్, విద్యా వాహిని, వాయిస్ ఫర్ గర్ల్స్, కాన్షియెనసెస్ క్లబ్స్, టెడ్ ఎడ్ టాక్స్, బుధవారం బోధన, ఇంగ్లీష్ క్లబ్, విటమిన్ గార్డెన్స్ వంటి వినూత్న కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలుపుతున్నామని తెలిపారు. వలస కార్మికులు, కూలీల పిల్లలు చదువుకు దూరం కావద్దని, సమీప పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పుస్తకాలు, యూనిఫామ్, భోజన వసతి కల్పిస్తున్నామని, గత ఏడాది 600 మంది వలస కూలీల పిల్లలు ఈ పాఠశాలల్లో చదవగా ఈ ఏడాది 580 మంది చేరారన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి డెంటల్ విభాగం వైద్య అధికారులతో ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత డెంటల్ క్యాంపులు నిర్వహించి 21 వేల 581 మంది విద్యార్థులకు డెంటల్ పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. జిల్లాలోని 777 అంగన్వాడి కేంద్రాల ద్వారా 53 వేల 532 మంది గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు సేవలు అందిస్తున్నామని, శుక్రవారం సభ ద్వారా ప్రతి గ్రామంలో మహిళలు, పిల్లల సంపూర్ణ అభివృద్ధికి, ఆరోగ్యానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు, పోలీస్ యంత్రాంగం సమన్వయంతో గ్రామపంచాయితి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించామని, ఇందుకు జిల్లా యంత్రాంగం తరపున ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## పూజారులపై అనుచిత వాక్యాలు సరైన పద్ధతి కాదు

**ప్రజాపక్షం/ముత్తారం:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు దేవాలయ అర్చకులను, అనుచిత వ్యాఖ్యలతో దూషించడం, సరైన పద్ధతి కాదని పురోహితుడు నవీన్ శర్మ తీవ్రంగా ఖండించారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామంలోని వారి నివాసంలో ప్రజాపక్షం పత్రిక విలేకరితో నవీన్ శర్మ మాట్లాడుతూ మహా ప్రసిద్ధి గాంచిన కొండగట్టు పుణ్యక్షేత్రంలో ప్రతి రోజు పూజలు చేస్తున్న పూజారుల పై కొండగట్టు ఆలయ ఈవో శ్రీకాంత్ పూజారుల పైన ఇష్టానుసారంగా అనుచిత వ్యాఖ్యలతో కూడిన మాటలు మాట్లాడడం సరియైన పద్ధతి కాదని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు అన్నారు.అర్చకులపై అన్యాయంగా దూషించిన ఈవో వెంటనే క్షమాపణలు తెలపాలని,లేని యెడల పురోహితుల ఆధ్వర్యంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు హెచ్చరించారు.

## తిరుమలలో 'ఖని' కళాకారుల ప్రదర్శన



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రథసప్తమి పురస్కరించుకొని తిరుమలలోని శ్రీవేంకటేశ్వర స్వామి మాడ వీధుల్లో సూర్యప్రభ, చంద్రప్రభ వాహనం, చిన్న శేష వాహనం ఊరేగింపుల్లో గోదావరిఖనికి చెందిన కోలాటం కళాకారులు పలు నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. ఆదివారం రాత్రి జరిగిన ఈ ఉత్సవాల్లో గోదావరిఖనికి చెందిన కుందారపు సరస్వతి, పెరుమాండ్ల రజిత, హైదరాబాద్‌కు చెందిన బానోవత్ గణేష్, కీర్తిరెడ్డి, వనజ బృందాల సభ్యులు 22 మంది కోలాటం, కంజీరాలు, శబ్ద పరికరాలతో నృత్య ప్రదర్శనలు చేశారు. తి.తి.దే. ఆహ్వానం మేరకు కళాకారులు రథసప్తమి ఉత్సవాల్లో పాల్గొని ప్రదర్శనలు ఇచ్చినట్లు గోదావరిఖనికి చెందిన కోలాటం నృత్య శిక్షకుడు, తి.తి.దే. హిందూ ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు మేడి తిరుపతి తెలిపారు.

## డివిజన్‌లో సిసి కెమెరాలు ప్రారంభం

**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని పట్టణం ఉమ్మడి 43వ డివిజన్‌లో మేదరి శ్రీనివాస్ సహకారంతో ఏర్పాటు చేసిన 6 సీసీ కెమెరాలను ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త మద్దెల దినేష్ సోమవారం ప్రారంభించారు. రూ.60 వేలతో గణేష్ యువ మిత్ర మండలి మండపం ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసిన ఈ సీసీ కెమెరాల వల్ల కాలనీల్లో నేరాల నియంత్రణకు, నిందితులను గుర్తించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా దాత మేదరి శ్రీనివాస్‌ను కాలనీవాసులు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పెరుక శ్రీనివాస్, తలపల్లి రవి, మద్దెల రామస్వామి, బొడ్డు రమేష్, కలవేన సతీష్, మోర అశోక్, వడ్లకొండ అకాష్‌గౌడ్, సౌజన్య, శ్రీలత, కల్పన, సింగం శ్రీనివాస్, సతీష్, లెనిన్ మండల శ్రీనివాస్ అభిషేక్‌లు పాల్గన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలి

### గ్రామసభలో ఏకగ్రీవ తీర్మాణం చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**ప్రజాపక్షం/చొప్పదండి:**మండలంలోని చాకుంట గ్రామ పాలకవర్గం, ప్రజల సమక్షంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలని రాష్ట్ర పరిశీలకుడు నమిండ్ల శ్రీనివాస్, గౌస్‌ల ఆద్వర్యంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఏకగ్రీవంగా తీర్మాణం చేయించి ఆమోదింపజేశారు. చాకుంట గ్రామంలో జరిగిన ప్రత్యేక గ్రామసబకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అనంతరం చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డులో చొప్పదండి, రామడుగు, గంగాధర మండలాల రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. చొప్పదండి పట్టణ అభివృద్దిలో భాగంగా 8వ వార్డులో రూ.4 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పట్టణ సుందరీకరణ పనుల్లో భాగంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైట్లను ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, పురం రాజేశం, పెరుమాండ్ల గంగన్న, ముద్దం తిరుపతి, కొట్టె అశోక్, మునిగాల చందు, సుధాకర్, గుంటి స్వరూప, శేఖర్, అఖిల్ తదితరులున్నారు.

## విద్యా సంస్థల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/కరీంనగర్:జిల్లా కేంద్రం లోని పలు విద్యా సంస్థల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అల్ఫోర్స్, పారమిత, సిద్దార్థ, మానేరు, ఎస్ఆర్, ట్రినిటి, శాతావాహన యూనివర్సిటీ వంటి విద్యాసంస్థల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా నిర్వహించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో నిర్వహించిన వేడుకల్లో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా॥ వి.నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ నాయకుల చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క నిర్విరామ కృషితో, మేధస్సుతో రూపొందించబడినటువంటి భారత రాజ్యాంగం ఇతర దేశాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

**పారమిత విద్యాసంస్థల్లో...**

నగరంలోని పారమిత విద్యాసంస్థలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా వివిధ పారమిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.

**శాతవాహనలో యూనివర్సిటీలో...**

శాతవాహన విశ్వవిద్యాలయంలోని పరిపాలన భవన కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ జాతీయ పతాకం ఎగరవేసి వందన సమర్పణ చేసి విద్యార్థులను, ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ, రాజ్యాంగానికి ఉన్న ఆవశ్యకతను గుర్తించి అందులో ఉన్న ఘనతంత్ర, సర్వసత్తాక, సామ్యవాద, ప్రజాస్వామిక, లౌకిక భావనలను అర్థం చేసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని విశ్వవిద్యాలయాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లడానికి కావలసిన తోడ్పాటును అందించాల్సిందిగా కోరుతూ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## చిన్నారుల నృత్య రూపకం.. అబ్బురం, అద్భుతం!




**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్‌శ్యామ్‌దాస్‌నగర్‌లోని యూనివర్సల్ ఐఐటిజేఈఈ, నీట్ ఫౌండేషన్ ఉన్నత పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను సోమవారం ఘనంగా జరిపారు. జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉపన్యాసాలు, నృత్య రూపకాలు, కరాటే, యోగ ప్రదర్శనలు, ఫ్యాషన్ షో, కవాతులు అందరిని ఆకట్టుకున్నాయి. పాఠశాలస్థాయి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణవేణి పాఠశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**ప్రజాపక్షం/చొప్పదండి:**మండల కేంద్రంలోని శ్రీకృష్ణవేణి హైస్కూల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిధిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా.సత్తు మల్లేశంలు పాల్గొని జెండాను ఎగురేశారు. పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్ పంపిణీ చేసి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను విధ్యార్థులకు తెలియజేశారు. విధ్యార్థులు వివిధ స్వాతంత్ర సమరయోధుల వేషధారణలతో ఆట పాటలతో అలరించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కరెస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ సాంబరాజు, ఇన్‌చార్జి , పాఠశాల సిబ్బంది ఉన్నా రు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ కౌన్సిలర్

**ప్రజాపక్షం/చొప్పదండి:**పట్టణానికి చెందిన 3వ వార్డు మాజీ కౌన్సిలర్ మహేశుని సంధ్య మల్లేశం సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం క్యాంపు కార్యాలయంలో వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, మాజీ చైర్మన్ గుర్రం నీరజ, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మునిగాల చందు, నాయకులున్నారు.

## అడస్టా ప్లే స్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/చొప్పదండి:**7వ గణతంత్ర దినోత్సవం సంధర్భంగా అడస్టా ప్రైమరీ స్కూల్‌లో చైర్మన్ ముద్దం నరేందర్ ఆద్వర్యంలో వేడుకలు వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా చొప్పదండి మార్కెట్ కమిఈ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావితర పౌరులని అన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రమశిక్షణతో కూడిన పాఠశాలను నడిపించి విధ్యార్థుల భవితకు బాటలు వేయడం అభినందనీయమని యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల విధ్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అంతకుముందు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.